

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 16 మార్చి 2025 12 పేజీలు


## గుమగుమలాడుతున్న

# హలీం..

- రంజాన్‌లో నోరూరిస్తున్న హలీం రుచులు
- ప్రతిరోజు లక్షల రూపాయల్లో వ్యాపారం





సూర్య, సెంటినరీ కాలనీ

హలీం... రంజాన్ మాసంలో లభించే అరుదైన వంటకం. ముస్లింలు సంప్రదాయంగా భావించడంతో పాటు అన్ని మతాల వారు ఇష్టంగా తినడంతో ప్రాచుర్యం ఉంది. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఇష్టపడే హలీంకు ఒకప్పుడు హైదరాబాద్ కేంద్రంగా ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉమ్మడి కరీంనగర్ నగరంతో పాటు, పెద్దపల్లి, జిల్లా కేంద్రంతో పాటు రామగుండం, ఎన్టిపిసి ,గోదావరిఖని, మంథని, కేంద్రాల్లోనూ నోరూరించే హలీం హరీస్ రుమాల్ రోటి రెడ్ చికెన్ చిల్లి చికెన్ లెగ్‌ప్తై వంటి నోరూరించే వాటిని తయారు చేయడం జరుగుతుంది.

2లో

### పదో తరగతి బాలికలందరికీ

## సైకిళ్లు పంపిణీ చేస్తాం

- హాస్టళ్ల లో బాలికలకు సదుపాయాలు కల్పిస్తాం
- ఆడపిల్లల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి






### బస్‌స్టాండ్‌లో బ్రాండెడ్ కంపెనీ

## మినరల్ వాటర్ అమ్మకం

2లో

సూర్య జగిత్యాల ప్రతినిధి




మినరల్ వాటరా...

జనరల్ వాటరా...?

సూర్య జగిత్యాల

వేసవి కాలం ప్రారంభం కావడంతో త్రాగు నీటి వినియోగం ఎక్కువయ్యింది. ఈ క్రమంలో వృత్తి రీత్యా, ఇతర వ్యక్తిగత కారణాలతో ప్రయాణం చేసే వారు త్రాగు నీటి కోసం బ్రాండెడ్ కంపెనీ మినరల్ వాటర్‌ను కొనుగోలు చేస్తుంటారు. ముఖ్యంగా బస్ స్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్టాల్ లలో విక్రయించే మినరల్ వాటర్ ను ప్రయాణికులు ఎక్కువగా కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటుంటారు. అయితే బస్ స్టాండ్‌లలో ఏర్పాటు చేసిన స్టాల్ లలో బ్రాండెడ్ కంపెనీని పోలి ఉండే లేబుల్‌లతో మినరల్ వాటర్ విక్రయిస్తున్నారు. 2లో

- బ్రాండెడ్ కంపెనీ వాటర్‌కు అచ్చు గుద్దినట్టు అనుకరణ
- ఒక అక్షరం తేడా లేబుల్లతో సప్లయ్
- బస్ స్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో విక్రయాలు
- నాసిరకం మినరల్ వాటర్‌గా అనుమానాలు

### బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తే

## చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ మహేష్ బి గితె

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 16 మార్చి 2025




# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

## - ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎళ్ల బాల్ రెడ్డి

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ప్రధాన చౌరస్తా వద్ద శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజలకు ప్రజా పాలన అందిస్తూ సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరోవైపు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి మాటా డుతూ..బి ఆర్ ఎస్ కేసీఆర్ ప్రభుత్వము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు అసెం బ్లీలో అకారణంగా ఎంతోమంది ఎమ్మెల్యేలను



సస్పెండ్ చేసిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ధర్నా చౌకను ఎత్తివేసిన ఘనత కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఆయన అన్నారు.ప్రజా పరిపాలన ద్వారా మంచి పనులు చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై నిందలు మోపుతున్నరని ప్రజలందరూ చూసి నవ్వుకుంటున్నారన్నారు.అసెంబ్లీ సెషన్‌లో తప్పు చేస్తే ఎవరైనా సరే సస్పెండ్ చేస్తారని స్పీకర్ పట్ల మర్యాదగా మాట్లాడుదూ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు నేర్చుకోవాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సస్పెండ్ చేసుదేనన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగమేఘాలమీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం సోచనీ యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాలరెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, ఉచిడీ బాల్ రెడ్డి,తలారి నర్సింలు, యూత్ అధ్యక్షులు రంజాని నరేష్,ఎస్ ఎస్ యూ ఐ మీరుదొడ్డి భాను,డైరెక్టర్ సత్తన్న,కొప్పు రమేష్, గన్నె భాను, తుపాకుల శ్రీనివాస్, మామిండ్ల ఆంజనేయులు, దికొండ దశరథం, డాకూరి మహేందర్, నయీమ్ నవీన్ పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

## - జిల్లా ఇంచార్జి సుగుణ

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సభ్యత్వ నమోదులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని,అదే స్ఫూర్తితో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జీ సుగుణ అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కామిని వనిత ఆధ్వర్యం లో సభ్యత్వ నమోదు సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కామిని వనిత మాట్లా డుతూ మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్క లంబా,రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు శనివారం రోజున సమా వేశం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి సుగుణ, గోవిందమ్మ,సుమలతలు హాజరైనారు. మహిళా



కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం రోజున సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు.అనంతరం ఇంచార్జ్ సుగుణ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు రావడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెయ్యడానికి సెప్టెంబర్ 15న మొద లైన సభ్యత్వ నమోదును ప్రతి మహిళా నాయకు రాలు విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం నమోదు ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని,జిల్లాను సైతం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదు చేయని మహిళా కాంగ్రెస్ సభ్యులు నమోదు ప్రక్రియను మొదలు పెట్టాలని సూచిం చారు.రానున్న ఎన్నికలలో ప్రతి మహిళా విజయం దిశగా సాగాలని సూచించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని కోరారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఏఎంసీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప,కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, బొప్పాపూర్ ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం,బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి, జిల్లా జనరల్ సెక్రెటరీ కోడం అరుణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఎంపీవో సుధాకర్

**సూర్య, రుద్రంగి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తున్న ఎల్ఆర్ఎస్ పథకాన్ని మండల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీ ఓ సుధాకర్ కోరారు. రుద్రంగి మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ 2020 నాటికి దరఖాస్తు చేసుకున్న టువంటి ఇంటి స్థలాల, ప్లాట్ల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 28 ద్వారా తేదీ 20-20-2025 ఎంఏ మరియు యుడి ప్రకారం తేదీ 31-3-2025లోపు 25% మినహా యింపు రాయితీతో క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. గడువు లోపల చెల్లించిన ఇంటి స్థలాలకు ప్లాట్లకు ఇంటి నిర్మాణ అనుమతులు, బ్యాంక్ లోన్లు సులభంగా వస్తాయన్నారు. ఎల్ఆర్ ఎస్ చెల్లింపుదారులకు ప్రస్తుత మార్కెట్ రేటు కంటే మీ యొక్క డాక్యుమెంటులో విలువ ఆధా రంగా మార్కెట్ విలువను అంచనా వేయడం జరుగు తుందని దాని ద్వారా చెల్లించాల్సిన రుసుము తగ్గుతుందన్నారు. భవన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు 33% జరిమానా చార్జీలు ఎల్ఆర్ఎస్ కడితే చెల్లించే అవసరం ఉండదన్నారు. మండలంలో 298 దరఖాస్తులు రాగ అందులో 239 అప్రూవల్ కాగా పది మంది మాత్రమే ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించారన్నారు. మిగతా వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఎల్ఆర్ఎస్ చెల్లించాలని కోరారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం చిత్రప టానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు. నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాని దహనం చేయడం పట్ల తీవ్రంగా ఆక్షేపణ తెలిపారు.మీ ప్రభుత్వ హయాం లో దళితులకు ఎన్ని వాగ్దానాలు చేసి ఎలా ముంచారో అందరికి తెలుసు, దళిత బిడ్డ అసెంబ్లీ స్పీకర్ ను అవమానించే పద్ధతిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు సహించరానిది,మేము ప్రతిపక్షంలో ఉన్న పుడు ప్రజలకు అన్యాయం జరిగితే దిష్టిబొమ్మలు దహనం చేశాము. మీలాగా మీ నాయకుడి మెప్పుకోసం ధర్నాలు,దిష్టిబొమ్మ దహనాలు చేయ లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగల రాజు,మండల వైస్ ప్రెసిడెంట్ గుగ్గిల శ్రీకాంత్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆరేపల్లి బాలు, పొన్నాల పరుశురాముడు,ఎటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజా శేఖర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏగుర్ల ప్రశాంత్,నాయకులు మోర లక్ష్మీ రాజం,ఎండి ఇక్బాల్, పెద్దూరి తిరుపతి, పొన్నం లక్ష్మణ్,బాలసాని శ్రీనివాస్, లింగారెడ్డి భరత్, కిషన్,కరుణాకర్ గౌడ్,పరుశురాం,అనీఫ్ పాల్గొన్నారు.

# పీహెచ్సీని తనిఖీ చేసిన డాక్టర్ల బృందం

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రామ కృష్ణ, డాక్టర్ అనితలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్‌లను క్షుణం గా పరిశీలించారు. అన్ని ప్రోగ్రామ్స్ పైన రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆఫీజా,వైద్య సిబ్బంది ఉన్నారు.

# కొండాపూర్ మైసమ్మ చెరువు ద్వారా నీటి విడుదల

## - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..

**సూర్య, బోయినపల్లి**



మల్కాపూర్,తడగొండ, అనంతపల్లి, కోరెం గ్రామాల రైతులు పంట చివరి దశకు నీళ్ళుకావాలని కోరగా వెంటనే స్పందించి కొండాపూర్ మైసమ్మ చెరువుద్వారా ద్వారా నీటిని విడుదల చెపించిన ఎమ్మెల్యే సత్యం.తాను ఇచ్చిన మాట ప్రకారం చొప్పదండి నియోజకవర్గంలో ఒక గుంట కూడా ఎండి పోనియ్యా అని మాట ఇచ్చి నెరవేర్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, నాయకులు సింగరి కేశవరెడ్డి, మహమ్మద్ హుస్సేన్, ముదాం శ్రీను, మండల శ్రీను, రఫీ, నజీర్, అమిరిశెట్టి భూమి రెడ్డి పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి ప్రణీత...

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని కోరెం గ్రామములోని రైతులు సాగు చేస్తున్న వరి పంట పొలాల ను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. యాసంగి వరిలో అగ్గి తెగు లు, ఆకుపై గోధుమ రంగు తెగులును గమనించడం అయినది.అగ్గి తెగులు సోకిన పంట పొలాల్లో తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలి. తరువాత ఈ తెగులు నివారణకు ఐసోప్రోథయోలిన్ 300 మి.లీ. మందు ను ఎకరాకు పిచికారి చేయాలి. ఒకవేళ అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నచో టెబుకోనజోల్ ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 0.4 గ్రాములు లేదా పికాక్సీ స్ట్రోబిన్ ట్రై సైక్లోజోల్ 400 ఎం ఎల్ మందుని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా గింజ మచ్చ తెగులు గమనించినట్లయితే ప్రోపికొనజోల్ 200 ఎం ఎల్ మందుని ఎకరాకు పిచికారి చేసుకోవాలి. ఈ క్షేత్ర సందర్శనలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏ ఈ ఓ లక్ష్మణ్ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షిరాం జయంతి వేడుకలు

**సూర్య, బోయినపల్లి**



బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించడమే కాన్షిరాంకి మనమిచ్చే ఘన నివాళి. జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి.బోయినపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు బహుజన రాజ్యాధికార ప్రధాత మాన్యశ్రీ కాన్షిరాం జయంతి వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ బోయినపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి హాజరయ్యారు.బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే మనం ఆయనకు ఘనమైన నివాళి అర్పిం చిన వాళ్ళం అవుతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు అలవాల అజయ్ చంద్రగిరి భాస్కర్, పెగ్గెర్ల మహేందర్, కన్నం రాజు, పెగ్గెర్ల రాజశేఖర్, బొడ్డు రాజలింగం, చంద్రశేఖర్, రవి, నందయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

## - రథబలి హరణం, వేధమత్రోచరణ మధ్య రథయాత్ర - ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు - జాతర పాల్గొన్న భక్తులు, గ్రామస్తులు

**సూర్య ఇబ్రహింపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతిపురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి మెదలు రాత్రి 12 గంటల వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది.యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహామూర్తి చార్యులు స్వామివారి ములవిరార్‌కు పంచామృతలతో అభిషేకం చేసీ ఉత్సవమూర్తులను ప్రత్యేక పుజలు నిర్వహించారు. రాత్రి రథయాత్ర కోసం బలిహరణం చేసి వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మలను రథంలోకీ తిసుకోచ్చి రథబలి తదితర పుజలను వేధమంత్రోచరణ మధ్య నిర్వహించారు. అనతరం గ్రామంలోని ప్రధాన విదు



లలో స్వామి వారి రథయాత్ర జరిగింది. స్వామి వారు అలయంకు చెరిన తర్వాత అర్చకులు స్వామి వారి ఉత్సవ ముర్తులతో నృత్యం చేశారు.అనతరం పండితసత్కరం జరిగింది. జాతర వేడుకలలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నరు. ఈకార్యక్రమంలో దేవలయకమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ బోధన అమలు

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలో ఎంపిక చేసిన ఎంపీపీస్ ఎర్ధాండి, ఎంపీపీఎస్ తిమ్మాపూర్ పాఠశాలల్లో కృత్రిమ మేధ బోధనను 3,4,5 తరగతుల వారికి మండల విద్యాధికారి బండారి మధు ప్రారంభించడం జరిగింది. ఈ సంద ర్భంగా మండల విద్యాధికారి మధు మాట్లాడుతూ ఈ 2 పాఠశాలల్లో విద్యార్థులకు ఏఐ తరగతు లను నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి ఆదే శాలు వచ్చాయి అన్నారు.ఒక్కో పాఠశాలలో స్థానిక ఉన్నత పాఠశాలలోని ఐదు కంప్యూట ర్లను ఉపయోగిస్తూ ప్రాథమిక విద్యార్థుల



అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) భోధనకు నిర్ణయం తీసుకుంది అని తెలిపారు. 3,4,5 తరగతుల వారికి.ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను మదింపు చేయడంతో పాటు, వెనుకబడిన విద్యార్థులకు ధారాళంగా చదవడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడం దీని ద్వారా సులభంగా నేర్పించడం జరుగుతుంది. మునుపటితో పోలిస్తే పురోగతి ఎలా ఉందో పరిశీలించి నివేదికను తయారు చేస్తారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, భూపతి, విజయలక్ష్మి, నికిత, తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్,మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బహుజన ఉద్ధారకుడు కాన్సిరాం

**సూర్య జగిత్యాల**



రాజకీయ రంగంలో బహు జన ఉద్ధారకుడుగా మాన్య శ్రీ కాన్సి రాం చిరకాలం నిలిచిపోతారని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు చిర్ర శంకర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద కాన్సిరామ్ 91 వ జయంతిని పురస్కరించుకొని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి చిర్ర శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ఉండేటి శంకర్, చిర్ర సతీష్, చిర్ర సురేందర్, దీకొండ శ్రీనివాస్, శనిగరం కాంత్అక్క, నలువాల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

**సూర్య జగిత్యాల అర్బన్**



వినియోగదారులు మోసాల కు గురైతే ఎలాంటి భయం లేకుండా కమిషన్‌కు ఫిర్యా దు చేయాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శనివారం సీనియర్ సిటీజేన్స్ ప్రజా బాంధవి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాబాంధవి వినియోగదారుల సంఘం ముద్రించిన వినియోగదారులకు పిలుపు అనే అవగాహన పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాబాంధవి వినియోగదారుల సంఘం కార్యదర్శి దిండిగాల విఠల్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు రిటైర్డ్ తహాశీల్దార్ పి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సీనియర్ సిటీజేన్స్,వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బల్వంతపూర్‌లో అంతర్గత సిసి రోడ్డును ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని శనివారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కోటి 2 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పలు సిసి రోడ్లలను పరిశీలించారు మండలంలోని బల్వంతపూర్ గ్రామంలో అంతర్గత సిసి రోడ్డును కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అలా గే లంబాడి పల్లిలో పోలీసుల వందనం స్వీకరించారు.అంతకు ముందు బల్వంతపూర్ ఎక్స్ రోడ్ వద్ద బీజేపీ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు,బిజెపి మండల అధ్య క్షులు గాజుల మల్లేశం,మాజీ ఎంపిటిసి సంఘని రవి,బిజెపి నాయకులు బోట్ల ప్రసాద్,బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,ముదిగంటి రాజు రెడ్డి, కొక్కెర మల్లేష్ యాదవ్, నులుగొండ సురేష్, అధికారులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**సూర్య - కథలాపూర్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియాలో కించపరిచేలా పోస్టులు పెడుతున్న బిఆర్ఎస్‌వి నాయకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని శని వారం యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పోలీసులకు ఫిర్యా దు చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్‌వి నాయకులు సోషల్ మీడియాలో ఆయన ఫోటోను కించ పరిచేలా చిత్రీకరిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ నవీన్ కుమార్‌కు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భం గా యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దొమ్మాటి అర్జున్ గౌడ్, ఎన్ఎస్ యూఐ వేములవాడ నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షుడు ఆకుల సంతోష్, రాదారపు సాయి తేజ,నల్ల ప్రదీప్,శనిగారపు హేమంత్ ఉన్నారు.

## పెద్దపల్లి జిల్లా సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్‌కి శ్రద్ధాంజలి ఘటించిన సిబ్బంది

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పాలకుర్తి మండలం పెద్ద పల్లి జిల్లా సిసి మేరుగు కుమార స్వామి శని వారం విధి నిర్వహణలో బైక్ ఆక్సిడెంట్ జరిగి మృతి చెందారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని జగిత్యాల జిల్లా జగిత్యాల మండల కార్యా లయ ఆవరణలో మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ప్రభుత్వ పరంగా వారి కుటుంబానికి అండగా నిలవాలి కోరడం జరిగింది. మండల ఎపియం వి.గంగాధర్,డి.యం.జి. యం.దాస్,సి.సి.లు బి.రవీం దర్, బి.మరియా, పి.గంగారాం, పి.విద్యాసాగర్, జి.శ్రీనివాస్, యం.ఎస్.సి బ్బంది పద్మ, సురేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన తుంగూరు విద్యార్థిని

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామ జడ్పి హెచ్ఎస్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న పుదూరి ప్రణీత పుదూరి భూపతి కూతురు జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచు కున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు భాస్కర్ రెడ్డి తెలిపారు. మెట్ పల్లి పట్టణంలో సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో లివింగ్ అండ్ ఫర్ గివింగ్ అనే అంశంపై జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందని జిల్లాలో తుంగూరు పాఠశాల విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలవడం పాఠశాలకి గర్వకారారణంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రనితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తుంగూరు గ్రామ ప్రజలు, ప్రజాప్ర తినిధులు, యువకులు అభినందించారు.

## నాలుగు ఉద్యోగాలు సాదించిన బీర్పూర్ వాసి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రాని చెందిన చీర్నేని రాజ శేఖర్ ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో 287 ర్యాంక్ రావడంతో గ్రామస్తులు రాజశేఖర్ ను అభినందించారు. గతంలో గ్రూప్ 3 ఫలితా ల్లో 86 ర్యాంకు వచ్చి ప్రస్తుతం ఆర్మూర్ డిగ్రీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రాజ శేకర్ గతంలో రైల్వేలో ఉద్యోగం చేసి అ ఉద్యోగం వదిలి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగం వదిలిన రాజశేఖర్ గ్రూప్ 2 ఫలితా ల్లో 287 ర్యాంకు రావడం గమనార్హం. వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఉన్నత ఉద్యోగాలు సాదించిన రాజశేఖర్ తల్లి తండ్రులు చెంద్రయ్య రాజవ్వ వ్యవసాయం చేసి రాజశేఖర్‌ను ఉన్నత చదువులు చదివించారు. రాజశేఖ ర్‌ను గ్రామస్తులు అబినందించినారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఏజీపీ శ్రీనివాస్

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నూతనంగా అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్‌గా నియమించబడ్డ ఇమ్మడి శ్రీనివాస్ జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయ మూర్తి నీలిమను శనివారం మర్యా ద పూర్వకంగా కలిశారు. ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నూతన ఏజీపీగా భాద్యతలు స్వీక రించిన సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమను మర్యాదపూ ర్వకముగా కలిసి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి చిత్ర పటం, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# గోదావరి ఎడారి లా మారింది

## - రైతులకు జీవధార కాళేశ్వరం

### - జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్

### - 17 న మహా పాదయాత్ర

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ఉన్న నీళ్లు సముద్రం లోకి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఇప్పుడు నిండుకుండలా ఉండాల్సిన గోదావరి ఎడారి లా మారిందని, రైతులకు జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు అని పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం తెలంగాణ భవన్ లో (రాఘవపూర్ వద్ద గల) పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని , కనీసం తాగేందుకు నీరు కూడా కరువైందన్నారు. కెసిఆర్ పై అక్కసుతో అబద్దపు ప్రచారంతో కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కాళేశ్వరం



ప్రాజెక్టును ఎండబెట్టారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫల మైందని , ఇప్పుడు పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు చిన్న ఆనకట్ట కాదని 3 బ్యారేజీలు, 15 రిజర్వాయల్లు, 19 సబ్ స్టేషన్ లు, 21 పంపుహౌజ్లు, 200కిమీ సొరంగాలు, 1530కిమీ పొడవు కాలువ, 141 టి ఎం సి ల స్టోరేజ్ అని వివరించారు. ఈనెల 17 నుండి 22 తేదీ వరకు కాళేశ్వరం ప్రాజెక్టు అభివృద్ధి కోసం మహా పాదయాత్ర చేపట్టబోతున్నామని అన్నారు. గోదావరిఖని లోని గోదారిబ్రిడ్జి నుండి మొదలయ్యే పాదయాత్ర ఎరవెల్లి ఫామ్ హౌస్ వరకు 180 కిలోమీటర్లు కొనసాగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో మంథని, రామగు ండం, పెద్దపల్లి నియోజకవర్గాల బీఆర్ఎస్ నాయ కులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మూల విజయ రెడ్డి, రవీందర్, ఐలయ్య , పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ తదతరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి పని చేయాలి

### - కాల్వశ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సమాజంలోని ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి తమ పనులు చేసుకోవాలని కాల్వశ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ అన్నారు. చట్ట విరుద్ధమైన పనులు చేసిన వారిని కోర్టులో హాజరు పరిచి, న్యాయమూర్తి తీర్పు మేరకు వారిని జైలుకు పంపిస్తామన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'వారానికో వక్త' కార్యక్రమంలో భాగంగా భోజన విరామ సమయంలో ఆయన 'చట్టాలు – శాంతిభద్రతలు' అనే అంశంపై ప్రసంగించారు. పాఠశాల పిల్లలకు వివిధ అంశాలపై అవగాహన కలిగించేందుకు ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఇటీవల 'వారానికోవక్త' కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి వారం



పాఠశాలకు ఒక ముఖ్య అతిథిని పిలిపించి వివిధ విషయాలపై ప్రసంగాలు ఇప్పిస్తుంటారు. అందులో భాగంగా శనివారం స్థానిక ఎస్సైని ఆహ్వానించి 'చట్టాలు – శాంతి భద్రతలు' అనే అంశంపై పిల్లలకు అవగాహన కల్పించారు. అలాగే సెల్ఫోన్ వినియోగం – సైబర్ నేరాలు, పిల్లల చదువు కొనసాగింపు అంశాలపై ఎస్సై పిల్లలకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పిల్లల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు పాఠశాలలో వివిధ రకాల వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఊషన్నపల్లి పాఠశాలను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేస్తున్నామని, సకల సౌకర్యాలతో ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. తమ పిల్లల్ని ఊషన్నపల్లి పాఠశాలలో చేర్పించాలని, ఆరుగాలం కష్టించి సంపాదించిన వేలాది రూపాయలను పొదుపు చేసుకోవాలని ఆయన పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, శ్రీవాణి, పిల్లలు, పోలీస్ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రుక్మిణి సమేత శ్రీ కృష్ణ కళ్యాణం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీకృష్ణాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం రుక్మిణి సమేత శ్రీ కృష్ణ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమాలు అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవములో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ లు గోపగోని సారయ్య గౌడ్ , నూనేటి సంపత్ యాదవ్, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయకులు ఎండి మునీర్ , బంగారు రమేష్,సబ్బని రాజమల్లు, జూకంటి శిరీష, పొట్యాల మొండయ్య, మాదాసు సతీష్, అల్లం దేవేందర్ యాదవ సంఘం నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగిరి మండలం లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో ఆధార్ కేంద్రాలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రామగిరి మండల తహసీల్దార్ పి.సుమన్ కి రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దృష్ట్యా సుమారు 40,000 మంది జనాభా కలిగిన అతి పెద్ద మండలం మని, జనాభా ప్రాతిపదికన రామగిరి మండలం లో మూడు లేదా నాలుగు ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉండాలి కానీ ఇక్కడ ఒక్క ఆధార్ కేంద్రం కూడా అందుబాటులో లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, ఆధార్ కార్డు సవరణల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. చిన్నపిల్లల మరియు ఆడపిల్లల ఆధార్ అప్డేట్ లేకపోవడంతో ఆర్టీసీ బస్సులలో వారి యొక్క ఆధార్ కార్డు అంగీకరించడం లేదని, దీంతో ప్రజలు ఉచిత బస్సు సౌకర్యం పొందలేకపోతున్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను గ్రహించి మండలంలో జనాభాకు సరిపడు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు, బిజెపి నాయకులు నాంసాని మహేష్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ చదువు ప్రారంభం

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం లోని నర్సింహులపల్లి, కొత్తూరు ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ విద్యను శనివారం నాడు ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ ప్రారంభించారు మండల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) సాయంతో విద్యను అందించేలా ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం పైలట్ ప్రాజెక్టుగా పెద్దపల్లి జిల్లాలోని 15 పాఠశాలలను ఎంపిక చేయగా ధర్మారం మండలం నుండి నర్సింహులపల్లి, కొత్తూరు ప్రాథమిక పాఠశాలలు ఇందులో చోటు దక్కింది. శనివారం రోజున మండల విద్యాధికారి పి.ప్రభాకర్ నర్సింహుల పల్లి, కొత్తూరు హైస్కూల్ ఆవరణలో ఏఐ చదువుల కొరకు కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింహులపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఇఓ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదో తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యాశాఖ ఏఐ సాయంతో విద్యాబోధన చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని, దీని ద్వారా విద్యార్థులు భాషపై పట్టు సాధించి చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా, గణితంలో చతుర్విధ ప్రక్రియల్లో కూడా నైపుణ్యం సాధిస్తారని, వారిలో సృజనాత్మకత పెరుగు తుందని అన్నారు. ప్రత్యేక సాఫ్ట్ వేర్ సాయంతో రూపొందించిన ఏఐ కార్యాచరణ పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తుందని అన్నారు. కాబట్టి పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో దొంగతుర్తి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. రవీందర్, కె. సత్యం, సతీష్ కుమార్, చెన్నారెడ్డి, ఆనంద్, అమ్మ ఆదర్శకమిటీ చైర్ పర్సన్లు రజిత, లక్ష్మీ మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన పంచాయతీ కార్యదర్శులు....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



టిఎన్జివో అనుబంధ తెలంగాణ పంచాయతీ సెక్రటరీ సెంటర్ ఫోరం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం శనివారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిపివో ను కోరగా సమస్యలు ఉన్నతధికారులకు సిపార్సు చేస్తానని డిపివో హామీ ఇచ్చారు. డిపివో ను కలిసిన వారి లో టిఎన్జివో జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు నిశాంత్ రావు, ప్రధాన కార్యదర్శి మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలగాని శ్రీధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని డిపివో ఆవిష్కరించారు.

## ఏల్ ఆర్ ఎస్ ఫీజు వసూల్ పై కార్యదర్శులకు అవగాహన సదస్సు

**సూర్య ధర్మారం**



ఈ రోజు ధర్మారం మండల కేంద్రంలో శ్రీయుత జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ఏల్ ఆర్ ఎస్ ఫీజు పేమెంట్స్ పై ధర్మారం గ్రామ పంచాయతీలో ఏల్ ఆర్ ఎస్ దరఖాస్తులు కలిగి ఉన్న పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఫీజు చెల్లింపు లో తీసుకోవాల్సిన చర్యలు మరియు జాగ్రత్త లపై ప్రజలకు ఏ విధంగా అవగాహనా కల్పించాలో తెలిపినారు. ఇట్టి సమావేశములో మండల పంచాయతీ అధికారి కె రమేష్ పంచాయ తీ కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సమావేశం అనంతరం మండల కేంద్రము లోని మిని గురుకులం వసతి గృహమును సందర్శించి పిల్లల భోజనం మరియు ఆహార నాణ్యతను పరిశీలించి, నూతన డైనింగ్ హాల్ యొక్క నిర్మాణ పనులను పర్యవేక్షించారు ఇట్టి కార్యక్రమం లో ఎం పి ఓ కే రమేష్ డిఈ రాజమౌళి ఏఈ ఏ . రాజశేఖరం పాల్గొన్నారు.

# అమ్మవారికి ఆభరణాలను అందజేసిన యూత్ సభ్యులు

## - పల్లకిలో అమ్మవారి ఆభరణాలతో డప్పు చప్పుల్లతో ర్యాలీ

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి పెద్దమ్మతల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్రహనికి 3,65,116 విలువ చేసే ఆభరణాలను విగ్రహ ప్రతిష్టలో శనివారం అందజేశారు. విగ్రహం, చీర, పుస్తెమట్టెలు, ముక్కుపుడక,వెండి కిరీటం, శంకు చక్రాలు, గధ,త్రిశూలం చేయించి తమ యూత్ తరపున అందజేసినట్లు యూత్ సభ్యుడు బొల్లి తిరుపతి చెప్పారు.అమ్మవారి ఆభరణాలను పల్లకిలో బస్టాండ్ నుండి ఆలయం వరకు డప్పు చప్పుల తో నృత్యాలతో ఆలయం వద్దకు చేరుకున్నారు.



భవిష్యత్తులో పెద్దమ్మతల్లి జాతరను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు పెద్దమ్మతల్లి యూత్ సభ్యుల మంతా ముందుంటామని వారు చెప్పారు. పెద్దమ్మ తల్లికి ఆభరణాలు అందించే పుణ్యం తమకు దక్కినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఆభరణాలను చేయించిన పెద్దమ్మతల్లి యూత్ అసోసియేషన్ సభ్యులను గ్రామస్తులు, కుల పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బొల్లి తిరుపతి, నూనె శ్రీకాంత్, బొల్లి శ్రీకాంత్,పిల్లి ప్రశాంత్,పిల్లి సాయి కృష్ణ, గూళ్ళ అనిల్,బొల్లి శ్రీనివాస్, పోల వేణి సాగర్, బొల్లి వినయ్,గూళ్ల నవీన్, మౌటం రవీందర్, గూళ్ళ సాయికుమార్, గజ్జల హరీష్, కుంభం నవీన్,గూళ్ళ శ్రీకాంత్, తిప్పర వేణి చంద్రమౌళి, బొల్లి కళ్యాణ్,గూళ్ల రాజు,పిల్లి రమేష్,మౌటం కుమార్,కుంభం కిరణ్,పిల్లి చంద్రకాంత్,గూళ్ల హరీష్,ముదిరాజ్ ఆడబిడ్డలు సభ్యులు కుల పెద్దలు పాల్గొన్నారు.

# వినియోదారుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**సూర్య కొత్తపల్లి**

జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని సమావేశం మంకమ్మతోట ఆఫీస్ కార్యాలయం నిర్వహించారు. ఈ సమావేశంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ అధ్యక్షులు వంగ వెంకటేశ్వర్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పామరాజు రామారావు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గడప కోటేష్ కుమార్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ బండ విజయ్ కుమార్ శ్రీనివాస్.గొడుగు సుభాస్ చంద్ర బోస్ మనోహర్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం గ్రామస్థాయి నుండి మండల స్థాయి , జిల్లా స్థాయి వరకు పాఠశాలలలో వినియోగదారుల క్లబ్బులు ఏర్పాటు చేయడం యువజన సంఘం సంఘాల క్లబ్బులు ఏర్పాటు చేయడం రైతులకు వినియోగదారుల హక్కులకు సంబంధించిన విషయాలపైన అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం. నగర పాలక సంస్థ వార్డ్ ల ప్రకారం వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి వారి పరిరక్షణ కొరకు కృషి చేయాలని మాట్లాడారు రోజు దిన చర్యలో ఎదో ఒక వస్తువు కొనుగోలు చేస్తుంటాము ప్రతి వస్తువు కి బిల్లు విధిగా తీసుకోవాలి యం.ఆర్.పి రేటు కన్న ఎక్కువ గా తీసు కుంటే కన్జూమర్ ఫోరంలో పిర్యాదు చేయాలి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోక పోతే నష్ట పోతామని సూచించారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## - అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గ్రామాలు, మండల కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి హామీ, జిల్లా పరిషత్తు అభివృద్ధి పనులపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెల ముగుస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు.పలు ప్రభుత్వ భవనాల మరమ్మతు పనులు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఇంతకుముందే కేటాయించిన నిధులను వినియోగించుకోవాలని తెలిపారు.వేసవిలో మంచినీటి సరఫరా కోసం అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా పైపుల లీకేజీ, మరమ్మతులు ఉంటే గుర్తించి పూర్తి చేయించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డి ఆర్ డి ఓ శ్రీధర్, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏఈలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ అందచేత

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ ఎంపీటీసీ నిధులు రూ. లక్ష కేటాయించి కొనుగోలు చేసిన బాడీ ఫ్రిజర్ ను గ్రామ పంచాయతికి అందచేశారు.అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీ పరిధిలోని కాట్నపల్లి, మల్లన్న పల్లి, సాంబయ్య పల్లి, కోనేరు పల్లి గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఉపయోగించుకోవాలని కోరారు. నాలుగు గ్రామాల ప్రజల తరుపున ఎంపీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వరూప, బీజేపీ నాయకులు గన్ను నరసింహ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, చుప్ప చంద్రయ్య, గన్ను దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యవర్గాన్ని అయితే ఏర్పాటు చేశారు.. యాడ్ నిర్మాణం ఇంకెన్నాడు?

**సూర్య పాలకుర్తి.**




పెద్దమనుషులు ఎప్పుడు ఒక సామెత చెబుతుంటారు పిల్ల పుట్టకముందే కుళ్ళ కుట్టిచ్చారని అది ఇప్పుడు రామగుండం మార్కెట్ కమిటీ విషయంలో నిజం అనిపి స్తుంది. రైతుల శ్రేయస్సు తమ ఎజెండాగా చెప్పుకునే పాలకుల మాటలకు చేతులకు పొంతన ఉండటం లేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం రామగుండం మార్కెట్ కమిటీ పేరుతో పుట్నూరులో మార్కెట్ యార్డ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అప్పటి ఎమ్మెల్యే కోరు కంటి చందర్ యాడ్ నిర్మాణంతోపాటు పక్కా భవనము ఇతర అవసరాల నిమిత్తం 75 లక్షల రూపాయలను ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. అంతేకాకుండా ఎంతో ఘనంగా శిలాఫలకా కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. అయితే ఎన్నికల కూడా అడ్డం రావడంతో పనులు నిలిచిపోయాయి. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తెలిసిన విషయం. కొత్త ప్రభుత్వం వచ్చి దాదాపు 15 నెలలు కావస్తున్న ఇప్పటివరకు మార్కెట్ యార్డ్ నిర్మాణంగానే పక్కా బిల్డింగ్ నిర్మాణం ఏ మాత్రం ముందుకు కదిలిన దాఖలాలు లేవు. దీనికి తోడు మంజూరు అయినటువంటి 75 లక్షల రూపాయల్లో 5 లక్షల రూపాయలు ఖర్చుకాగా మిగతా 70 లక్షల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించింది. యార్డు నిర్మాణం లేకపోవడం వల్ల మండలానికి చెందిన రైతులందరూ తాము పండించిన పంటలను అటు పెద్దపల్లి కి ఇటు ధర్మారానికి తీసుకు వెళ్తూ అధిక ప్రయాసాన్ని భరిస్తున్నారు. దగ్గర్లో అందరికీ అందుబాటులో ఉంటుందని నియోజకవర్గానికి ఒక మార్కెట్ యార్డ్ అనేటువంటి ప్రభుత్వ ఆలోచన ప్రస్తుతం అటుకెక్కడం అయిందని రైతుల ఆరోపిస్తున్నారు. ఓ పక్క భవనం గాని యాడ్ నిర్మాణంగానే ఇంక కార్యరూపం దాల్చకుండానే పాలకవర్గాన్ని మాత్రం ఇటీవల ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం. ఏ విధమైన కార్యకలాపాలు గాని లేని రామగుండం మార్కెట్ కమిటీకి ముగ్గురు సిబ్బంది ఒక చైర్మన్ కూడా ప్రస్తుతం ఉన్నారు. వీరందరికీ వేతనాలు మాత్రం అందుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు మార్కెట్ యార్డ్ నిర్మాణాన్ని చేపట్టాలని రైతుల అభిప్రాయపడుతున్నారు.

# వేలిముద్రలు పడక ఇబ్బంది పడుతున్న తాపీ మేస్త్రీలు

- లేబర్ కార్యాలయాల్లో ఐరీస్ మిషన్లు ఏర్పాటు చేయాలి
- కార్మికులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి
- భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షుడు చిలువేరు స్వామి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తాపీ పని చేస్తున్న మేస్త్రీలకు క్లెయిమ్స్ రెన్యువల్ చేసే సమయంలో వేలిముద్రలు పడక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడం తో సిమెంటు పని చేస్తున్న తాపీ మేస్త్రీలకు వేలిముద్రలు పడక సంక్షేమ పథకాల వల్ల వచ్చే డబ్బులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. క్లెయిమ్స్ మరియు కార్డు రెన్యువల్ చేసే సమయంలో సమస్యలు తలెత్తుతున్నాయ న్నారు. వెంటనే ఆన్లైన్ సమస్యలను మెరుగుపరిచి కార్మిక శాఖ కార్యాల యాల్లో, మీ సేవ కేంద్రాలలో "ఐరిష్" మిషన్ ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ క్లెయిమ్స్ లను త్వరగా పరిష్కరించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ప్రమాద బీమా 10.లక్షల రూపాయలు, సాధారణ మరణం 5.లక్షలు, మ్యారేజ్ గిఫ్ట్, మరియు మెటర్నటీ 1.లక్ష ఇవ్వాలని, నిర్మాణ కార్మికులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, అడ్డాల వద్ద రెస్ట్ షెడ్, టాయిలెట్, కనీస సదుపాయాలు కల్పించాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, కొయ్యడ సంపత్, కుసుమ సురేష్, బండి తిరుపతి,రాములు, రాజమల్లు, రమేష్, అంజయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీ కొట్టిన ఆటో

## - అల్ఫోర్స్ విద్యార్థులకు తీవ్ర గాయాలు

**సూర్య- సుల్తానాబాద్**



మండలంలోని చిన్న కల్వల రాజీవ్ రహదారిపై ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొనడంతో విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ లోని అల్ఫోర్స్ ప్రైవేట్ స్కూల్ కు చెందిన ఆరుగురు విద్యార్థులు స్కూల్ ముగిసిన అనంతరం సుల్తానాబాద్ నుండి పెద్దపల్లికి ఆటోలో వెళ్తున్న క్రమంలో చిన్నకల్వల రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రక్కకే ఆగి ఉన్న లారీని ఢీ కొనడంతో, ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ చేరుకొని, విద్యార్థులను అంబులెన్స్ లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఓ విద్యార్థిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రమాద స్థలానికి చేరుకొని ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# జిల్లాలో రేపు జరిగే అంగన్వాడి ధర్నాను జయప్రదం చేయండి

**సూర్య మంథని**



అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలు కోసం రేపు జరిగే అంగన్వాడి ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. అంగన్వాడి టీచర్లకు18 వేల రూపాయలు వేతనం ఈ బడ్జెట్లోనే ప్రకటించాలని, మే నెల అంతా సెలవులు ప్రకటించాలని, ఐసిడిఎస్ ని నిర్వీర్యం చేసే పిఎం శ్రీ ఉపసంహరించాలని, రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ జీవో వెంటనే విడుదల చేయాలని కోరుతూ రేపు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమాలలో అంగన్వాడీలు పాల్గొనాలని తెలంగాణ అంగన్వాడి అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు వనజారాణి, ప్రధాన కార్యదర్శి జ్యోతి, సిఐటియు జిల్లా నాయకులు బూడిద గణేష్, జి రవి లు పిలుపునిస్తూ సి డి పి ఓ కార్యాలయంలో లెటర్ అందజేశారు.

# కేంద్ర మంత్రిని కలిసిన టీఎన్జీవోల సంఘ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక టీఎన్జీవోల సంఘం కమ్యూనిటీ హాల్లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కు సంబంధించిన 100 సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా టీఎన్జీవోల సంఘ భవనానికి విచ్చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా టీఎన్జీవోల సంఘ నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగినటువంటి కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగులకు ఐటి పరిధిని పెంచి నందుకుగాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. టీఎన్జీ



వోల సంఘ కమ్యూనిటీ హాల్‌లో గల మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీ నిధుల ద్వారా గతంలో పది లక్షలు ఇవ్వడంపై కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఎంపీ నిధుల ద్వారా పూర్తిస్థాయిలో కమ్యూనిటీ హాల్ రెనోవేషన్‌కు, మరుగుదొడ్ల నిర్మాణానికి తగు నిధుల కేటాయింపు చేయాలని కోరడం జరిగింది. దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2024-25 సంవత్సరపు ఎంపీ నిధుల ద్వారా ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘ నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్, ప్రభాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, నాయకులు మల్కా రాజేశ్వర రావు, బరిగేల శ్రీనివాస్, శంకర్ యాదవ్, నకీర్తి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడినందుకే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్

**సూర్య, హుజురాబాద్**

ప్రజా పాలన పేరుతో 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వ నియంత పాలనపై ప్రజల పక్షాన నిలిచినందుకే బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని పలువురు వక్తలు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం జరిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ నాయకులు శాసనసభలో ఎండ కడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యం



లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సమయంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్న క్రమంలో కక్ష కట్టి అక్రమంగా శాసనసభ నుండి సస్పెండ్ చేశారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడితే బిఆర్ఎస్ నాయకుల పై కేసులు పెడుతున్న ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి శాసనసభలో ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్న జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధమన నీతిని తెలియజేస్తుందని అన్నారు. నియంతృత్వ పోకడలు పోతున్న సిఎం రేవంత్ రెడ్డి పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఇలాగే కొనసాగితే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాభవానికి గురికాక తప్పదని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, కేసిరెడ్డి లావణ్య, కుమారస్వామి, ఉమామహేశ్వర్, ముక్క రమేష్, నాయకులు ధనవర్ష రాజు, కల్లేపల్లి రోశెందర్, ఎండి. ఇమ్రాన్, కుమార స్వామి, కొండపాక శ్రీనివాస్, తులసి లక్ష్మణమూర్తి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు సేవలు

## - కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్

**సూర్య కరీంనగర్ జిల్లా**

వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ తెలిపారు. అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్‌లో అన్ని 33KV & 11KV స్తంభాలకు యూనిక్ పోల్ నెంబర్ పెయింటింగ్ ప్రక్రియను చేపట్టామని, ఇప్పటి వరకు 33 కెవి పోల్ నంబరింగ్ 56 పూర్తి అయ్యాయని, 11 కెవి పోల్ నంబరింగ్ 178 పూర్తి చేశామని తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నెంబర్ ద్వారా అక్కడి లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించవచ్చని అన్నారు. దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇట్టి యూనిక్ పోల్ నంబరింగ్ వలన 33KV & 11KV విద్యుత్ లైన్ల క్రమబద్ధ నిర్వహణ. యూనిక్ పోల్ నంబర్లను ఉపయోగించి విద్యుత్ లైన్లు క్రమబద్ధంగా



సిబ్బంది పరంగా విభజించి, దశల వారీగా నిర్వహణ చేపట్టి, అట్టి నిర్వహించిన తాలూకు వివరాలు నమోదు ప్రక్రియ సులభతరంగా చేపట్టవచ్చన్నారు. విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గించడంలో యూనిక్ పోల్ నంబరింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని వివరించారు.

## విద్యార్థులు విలువలతో కూడిన జీవితం నిర్మించుకోవాలి

**- ఎస్ఐ వినోద్ కుమార్**

**సూర్య, హుజురాబాద్**

విద్యార్థులు విద్యను అభ్యసించే కాలంలో విలువలతో కూడిన జీవితాన్ని నిర్మించుకోవాలని, తద్వారా భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదుగుతారని హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ




తమ్మిశెట్టి వినోద్ కుమార్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ హైస్కూల్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని అన్నారు. చెడు వ్యసనాలకు, అలవాట్లకు బానిసైతే జీవితం నాశనం అయిపోతుందని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఒత్తిడి చేసిన నో చెప్పాలని అన్నారు. విద్యార్థులు మత్తుకు బానిసైతే జీవితం నాశనం అవడమే కాకుండా శిక్షార్హులవుతారని అన్నారు. మంచి వాతావరణంలో తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ బి. జుమ్ లాల్, కరస్పాండెంట్ రాజ్ కుమార్, గోపాల్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ముకుంద రెడ్డి, కానిస్టేబుళ్లు సంతోష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## చదువులతో ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ వ్యాపారం

**- జిల్లా అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ మొగిలి సతీష్**

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో తరగతులలో పుస్తకాలు, నోట్బుక్లు విక్రయిస్తున్నారు. చిన్నపిల్లలను చూడకుండా స్కూల్లో అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రవేట్ స్కూల్ యజమాన్యం, అధిక ఫీజులు వసూలు, చేస్తున్నారని జిల్లా అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ మొగిలి సతీష్ అన్నారు. మూడు సంవత్సరాలు నిండకముందే స్కూల్లో జాయిన్ చేస్తున్న తల్లిదండ్రులు, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు ఫీజులు విషయంలో తగ్గేదే లేదు. అంటున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఎలాంటి తనిఖీలులేవు. విద్యఅధికారులకు గతంలో చాలా ఫిర్యాదులు చేసిన విషయం ప్రజలకు తెలుసు. కరీంనగర్ పట్టణంలో చుట్టుపక్కల ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో ఎలాంటి తనిఖీలు చేయకుండా, కాలయాపన చేస్తున్న విద్య అదికారులు డీఈవో ఇంతవరకు స్కూలు తనిఖీలు చేయలేదు. తల్లిదండ్రుల ఆవేదన, ఇప్పటికైనా ప్రతి స్కూల్లో ధరల పట్టిక పెట్టాలని డీఈవో ఆర్డర్ పాస్ చేయలి. స్కూల్లో ఉపాధ్యాయులు సంబంధించిన చదువులను నోటీసు బోర్డులో పెట్టాలి. కొన్ని స్కూల్లో రేకుల షెడ్లలో నడిపిస్తున్నారు. ఎలాంటి సౌకర్యం లేక ప్రభుత్వ నిబంధనలను వుల్లంగిస్తూ నడుస్తున్న ప్రైవేట్ స్కూల్‌ల అనుమతులు రద్దు చేయాలి అని అన్నారు.

## పోలీస్ కమీషనర్‌ను కలిసిన అడిషనల్ కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్‌గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ఐపీఎస్‌ని, కరీంనగర్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ శనివారంనాడు కమిషనరేట్ కేంద్రంలోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సూర్య కరీంనగర్ టౌన్**



లైన్స్ క్లబ్ ఆఫ్ మంకమ్మతోట ఆధ్వర్యంలో రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిల్లలకు ప్రపంచ వినియోగదారులహక్కుల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించి వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేయబడినవి. ఈ కార్యక్రమంలో భూర్ల విద్యాసాగర్ అధ్యక్షులు, పాత విశ్వనాథం ట్రెజరర్, జిల్లా అంజయ్య, రామేశ్వర్ రావు, శ్రీపతి వెంకటేశం, జె. శంకరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ గడ పావన శోభాయాత్ర

**సూర్య గన్నేరువరం**



మండలంలోని గునుకుల కొండాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా తయారు చేయించిన రేణుక ఎల్లమ్మ గడ పావనములను రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజి నుండి గుణుకుల కొండాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించి శనివారం తీసుకురావడం జరిగింది. డప్పు చప్పులతో మహిళల మంగళ హారతులతో నూతన గడపావనాన్ని ఆలయ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి కృషిచేసిన దాతలకు గౌడ సంఘం నాయకులు నేలపట్ల రమేష్, తాళ్లపల్లి పెద్ద రాజయ్య గౌడ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## 3వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధి లోని 3వ వార్డులో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ వాడలన్నీ పరిశుభ్రంగా ఉన్నప్పుడే హుజురాబాద్ పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడడానికి మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మక్కపల్లి కుమారస్వామి, మున్సిపల్ అధికారులు వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

**సూర్య, వీణవంక**




వీణవంక మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఎస్సీ వర్గీకరణ, గ్రూప్-1,2,3లకు చట్టబద్ధత తెచ్చే వరకు ఎలాంటి నోటిఫికేషన్లు ప్రభుత్వం ఇవ్వకూడదని మండల ఎంఆర్పీఎస్ శాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల మధునయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఖచ్చితంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, గ్రూప్స్ నోటిఫికేషన్ నిలుపుదల చేయాలని, ఏ,బి,సి,డి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోరే అరుణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వీణవంక గ్రామ అధ్యక్షులు దాసారపు అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్ మాదిగ, కోరికంటి రాజు మాదిగ, అంబాల మల్లేష్ మాదిగ, అంబాల లింగయ్య మాదిగ, వడ్డేపల్లి రాజయ్య మాదిగ, ఇప్పలపల్లి రాజయ్య మాదిగ, గాజుల రవి మాదిగ, గాజుల శ్రీను మాదిగ, దాసారపు సమ్మయ్య, ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేయడమే

**- డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు - దక్షిణాధికి అన్యాయం ఎక్కడ జరుగుతుంది**

**- 6 గ్యారంటీలపైన, ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముందా?- బీఆర్ఎస్ ను పెంచి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర**

**- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణకు నిధులివ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ లో శనివారం మీడియాతో మాట్లాడుతూ డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు.



అసెంబ్లీలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. రాజాసింగ్ వ్యాఖ్యలను నేను వినలేదు...బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రహస్య భేటీలు జరుగుతున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి అని అన్నారు.డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు. గైడ్ లైన్స్ రూపొందించలేదు. ఏదీ లేకుండా ఏదో జరిగిపోతుందని ఆరోపిస్తున్నారు అని అన్నారు.ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఉన్నారు.

# సులభతర విద్యా బోధన అందించుటకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు.శనివారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగా హారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు




సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుం దన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 21 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు జగిత్యాల జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తూ దొరికిన బీహార్ బ్యాచ్..

**- అరెస్ట్ చేసిన పోలీసులు..**

**సూర్య, మెట్‌పల్లి:-**




పట్టణంలోని ఓ ఏరియాలో కొందరు బీహార్ యువకులు గంజాయి తాగుతూ పట్టుపడ్డారు. వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఓ ఇంట్లో కొంతమంది వ్యక్తులు గంజాయి తాగుతున్నారని కాలనీవాసులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ కిరణ్ కుమార్ తో కలిసి దాడులు నిర్వహించి నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా బీహార్ రాష్ట్రానికి చెందిన రూపేష్ కుమార్, సునీల్ కుమార్, సంతోష్ కుమార్, చోటు కుమార్ లు అని నిర్ధారణ చేశామన్నారు.వీరు పట్టణంలో హమాలి పని చేస్తూ శాంతినగర్ లో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటూ బీహార్ రాష్ట్రం నుంచి గంజాయిని ఇక్కడికి తీసుకువచ్చి మెట్‌పల్లి, మల్లాపూర్ మండలాల పరిసర గ్రామాలకు 500 రూపాయలకు ఒక ప్యాకెట్ చొప్పున అమ్ముతున్నారు. నిందితుల నుంచి ఈ దాడుల్లో 450 గ్రాముల గంజాయి, ఓ మినీ గూడ్స్ వ్యాన్, 4 సెల్ ఫోన్లు, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు. గంజాయి ముఠాను పట్టించిన శాంతినగర్ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మినా కొన్నా సమాచారాన్ని ఇవ్వాలని సీఐ నిరంజన్ రెడ్డి కోరారు.

# ఒగ్గు కథ కళాకారుడు "సింగరవేణి" కి ఉగాది పురస్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు సింగరవేణి మల్లేష్ యాదవ్ కు ఉగాది పురస్కారం దక్కింది. తార ఆర్ట్స్ అకాడమీ వారు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో విశ్వ వాసు నామ ఉగాది కళోత్సవం - 2025 ఉగాది పురస్కారాలను అందజేశారు. జానపద కేటగిరీలో జానపద ఒగ్గు కథ కళాకారుడు మల్లేష్ యాదవ్ ఉగాది పురస్కారానికి ఎంపిక కాగా సినీ ఆర్టిస్ట్ సుమన్, ఐఏఎస్ పరికిపండ్ల నరహరి చేతుల మీదుగా అందుకున్నారు. తన కళను గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేయడంతో పాటు, ప్రాచీన కళలను ప్రోత్సహిస్తున్న తార ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ అధ్యక్షులు సంకె రాజేష్ తో పాటు, అకాడమీ సభ్యులకు మల్లేష్ యాదవ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



విషయాన్ని అర్థం చేసుకొని అవగాహన పెంచుకొని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. రాష్ట్రీయ బాల స్వాస్థియ కార్యక్రమం ద్వారా అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న 72 మంది విద్యార్థులను గుర్తించి వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో శనివారం నిర్వహించిన ఈ కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని అన్నారు. విద్యతో అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. పాఠశాలలో అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సబ్జెక్టు అర్థం కాకపోతే ఉపాధ్యాయులను మళ్లీ మళ్లీ అడగాలని, వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి షాజిత, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏ.ఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన కలెక్టర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



పలు సబ్జెక్టుల్లో వెనుకబడిన 3,4,5 తరగతుల విద్యార్థుల కోసం పాఠశాల విద్యా శాఖ ప్రవేశ పెట్టిన ఏఐ కంప్యూటర్ ల్యాబ్ కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన పలు పాఠశాలల్లో ఈ ల్యాబ్ లు శనివారం ప్రారంభం కాగా కరీంనగర్ జిల్లాలో 18 పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లు ప్రారంభమయ్యాయి.ఆసిఫ్ నగర్ లో ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఒకే చోట ఉన్న జిల్లాలోని 18 స్కూళ్లను కంప్యూటర్ ల్యాబ్ ల ప్రారంభానికి ఎంపిక చేశామని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అందులో ఉన్న విషయపరిజ్ఞానం వల్ల విద్యార్థులకు చక్కటి అవగాహన వస్తుందని తెలిపారు. తక్కువ సమయంలో ప్రాక్టికల్ గా విద్యార్థులు విషయాన్ని నేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏఐ టెక్నాలజీ ద్వారా విద్యార్థుల పరిజ్ఞానాన్ని అంచనా వేసి సాఫ్ట్ వేర్ బోధన అంశాలను నేర్పుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్, కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ ఆనందం, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఓసీపీ-2 క్వారీ ని పరిశీలించిన కలెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ క్వారీ ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. క్వారీ లో జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. యంత్రాల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కాసనబోయిన సురేష్, సింగరేణి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఆర్ %డ% బీ ఈఈ భావ్ సింగ్, రామగిరి తహసీల్దార్ పి.సుమన్, ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్ల వెంకటరమణ, ఎస్టేట్ ఆఫీసర్ కలవేన ఐలయ్య, అసిస్టెంట్ మేనేజర్ కోల శ్రీనివాస్, ఇరిగేషన్ డిఈ కొవ్వూరి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ సీజన్‌లో నిర్దేశిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సమ్మర్ సీజన్ వినియోగించుకొని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్‌పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి



ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించు కుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సి సి రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి మార్చి 20 లోపు బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయ తీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

## - అదనపు కలెక్టర్ డి. వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశం లో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ



విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు.చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ,కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆల్ఫోర్స్ విద్యార్థులకు గాయాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మరో వారం రోజుల్లో టెన్త్ ఎగ్జామ్ రాయవలసిన పిల్లలు ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. డ్రైవర్ అజాగ్రత్త వలన జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 మంది పదవ తరగతి విద్యార్థులు గాయపడ్డ ఘటన శనివారం చోటుచేసుకుంది. పెద్దపల్లి పట్టణానికి చెందిన సాయి చరణ్, ఆదిత్య, విశాల్, హర్ష, వర్షిత్, అభిరామ్, కిషోర్, సాత్విక్‌లు సుల్తానాబాద్ పట్టణంలోని ఆల్‌ఫోర్స్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. శనివారం ప్రీ ఫైనల్ 3 చివరి ఎగ్జామ్ రాసి సాయంత్రం ఇంటికి వచ్చే క్రమంలో సుల్తానాబాద్ బస్టాండ్ వద్ద ఆటో ఎక్కారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ఆటోను నడుపుతూ చిన్నకల్వల సమీపంలోకి రాగానే రహదారిపై నిలిచి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టాడు. దీంతో ఆటోలో ముందు భాగంలో కూర్చున్న ఆదిత్య తలకు, కుడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. మిగతా విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటన



జరిగిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో హుటాహుటిన విద్యార్థులను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందించారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని తమ పిల్లలకు ఏం జరిగిందోనని అయోమయానికి గురి అవుతూ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు చిన్న గాయాలు అయ్యాయని ప్రమాదమేమీ లేదని వైద్యులు తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు.మెరుగైన వైద్యం కోసం ఆదిత్యను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న



విద్యార్థుల నుండి పెద్దపల్లి, సుల్తానాబాద్ సిఐలు ప్రవీణ్ కుమార్, స్వామి రెడ్డి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలిసింది.



# ఘనంగా డిసిసి జనరల్ సెక్రెటరీ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్ జన్మదిన వేడుకలు చిన్ననాటి బాల్య మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల క్రితం సాధారణ కార్యకర్తగా మొదలైన తన ప్రస్థానం నిరంతరం ప్రజలకు,పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ,నిబద్ధతగల కార్యకర్తగా అధిష్టానం మన్ననలను అందుకుని డిసిసి జనరల్ సెక్రెటరీ స్థాయికి చేరుకున్నారు. గంగిపల్లి గ్రామ ఉపసర్పంచ్‌గా విశిష్ట సేవలందించి ప్రజల యొక్క ప్రశంసలందుకున్నారు. వేడుకల్లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు



ముల్కల కుమార్, పిఆర్టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ కుమార స్వామి, యుటిఎఫ్ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి కాట నర్సయ్య, రియల్ ఎస్టేట్ శంకర్ రెడ్డి, మ్యాస్ అండ్ సోషల్ ఆర్‌పిలు శ్రీనివాస్, అంజయ్య, శ్రీరామ ఆప్టికల్స్ వీరన్న పాల్గొన్నారు.

# రోడ్డుపై చెత్త వేసిన దుకాణదారులకు జరిమానా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ అధికారులు పారిశుధ్యం స్వచ్ఛతపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఇకనుండి రోడ్లపై చెత్త, వ్యర్థాలు వేస్తున్న వారికి జరిమాణాలు విధిస్తామని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రగతి నగర్‌లోని స్టీల్, రైలింగ్, ప్లైవుడ్ & హార్డ్వేర్ దుకాణ సముదాయాల ముందు చెత్త వేసినందుకు ముగ్గురు దుకాణ యజమానులకు 2000 రూపాయల చొప్పున అధికారులు జరిమానా విధించారు. దుకాణం ముందు ఎలాంటి చెత్త కనిపించిన సదురు దుకాణం యజమాని పేరుతో ఫైన్ విధిస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అనిల్,వార్డు ఆఫీసర్లు లక్ష్మీ నరసయ్య,వసీం పాల్గొన్నారు.

# బ్యాంకింగ్, ఫైనాన్స్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు బ్యాంకింగ్ ఫైనాన్స్‌లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి శనివారం తెలిపారు.అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు మార్చ్ 15వ తేదీ నుంచి ఏప్రిల్ 08వరకు వెబ్‌సైట్ www.tgbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ శిక్షణకు BC-A,B,Dకి చెందిన, డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల వయసులో ఉన్న అభ్యర్థులు అర్హులనీ, అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో 2లక్షలలోపు ఉండాలని. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను తేదీ 12-04-2025న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం ప్రైవేట్ బ్యాంకుల్లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో మంత్రులకు పాలాభిషేకం

**సూర్య- సుల్తానాబాద్**



హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ భవనాన్ని తెలంగాణ కల్లుగీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేయడానికి కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతూ శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద వారి చిత్రపటాలకు పలువురు సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, గౌడ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పొన్నం తిరుపతి గౌడ్, అంతటి సాగర్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు పోడేటి వెంకటేష్, కొయ్యడ ఎల్లయ్య, మంద అశోక్, కొయ్యడ రమేష్ గౌడ్, అన్నపురం శ్రీనివాస్ గౌడ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్...

**సూర్య ఎలిగేడు**



పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

వివరాల్లోకి వెళితే జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలిగేడు గ్రామంలో ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో ఆ ప్రదేశానికి చేరుకుని పేకాట ఆడుతున్న ఇందాక తిరుపతి,ఇందరపు నారాయణ, ఐట్ల బాలాజీ ముగ్గురిని పట్టుకొని వారి నుండి 6600/- నగదు,3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోని వారిని జూలపల్లి పోలీస్ స్టేషన్కు కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సనత్ కుమార్ తెలిపారు.ఈ రైడింగ్‌లో హెడ్ కానిస్టేబుల్ శంతయ్య, కానిస్టేబుల్‌లు మనోహర్, పవన్, అజీమొద్దీన్ ఉన్నారు.

# పెద్దపల్లి-మంథని మధ్య లద్నాపూర్ వద్ద రోడ్డు మరలింపుకు చర్యలు చేపట్టండి

## - ఆర్అండ్ఆర్ కాలనీలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు...
## - త్రాగునీటి సమస్య పరిష్కారానికి సింగరేణి కృషి చేయాలి
## - ఓసీపీ-2, లద్నాపూర్, రాజాపూర్, గ్రామాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణికి సంబంధించి లద్నాపూర్ ఆర్ & ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగిరి మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్-2, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, లద్నాపూర్ గ్రామంలో ఉన్న ఇండ్ల క్రింద ఉన్న 88 ఎకరాల భూమిని సైతం తప్పనిసరిగా సింగరేణి సంస్థకు అప్పగించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లద్నాపూర్ గ్రామ ఆర్ & ఆర్ కాలనీ వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు మళ్లింపు, నీటి పారుదల శాఖ కాల్వల మళ్లింపు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. లద్నాపూర్ గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో రాబోయే శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సమస్య లేకుండా సింగరేణి అధికారులు చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. 04 డిసెంబర్ 2024 నాడు వచ్చిన స్వల్ప భూకంపం వల్ల పెద్దపల్లి మంథని రోడ్డు, కాలువలో చిన్న క్రాక్స్ ఏర్పడ్డాయని, వాటిని సరి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కాసనబోయిన సురేష్, సింగరేణి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఆర్ & బీ ఈఈ భావ్ సింగ్, రామగిరి తహసీల్దార్ పి.సుమన్, ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణ, ఎస్టేట్ ఆఫీసర్ కలవేన ఐలయ్య, అసిస్టెంట్ మేనేజర్ కోల శ్రీనివాస్, ఇరిగేషన్ డిఈ కొవ్వూరి రాజేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 ప్రాజెక్ట్లో ఈపి ఆపరేటర్ పాల కృష్ణమూర్తి వారి కూతురు కోమలి మరియు హైదరాబాద్లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్న డేగ నరేష్ల జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కలవచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, కూరగాయలు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం, మా మిత్రుడు మేకల మారుతి యాదవ్ ద్వారా సింగరేణి యువ బలగం టీంకి కుటుంబ పరిస్థితి చెప్పగానే స్పందించి సహాయం చేసిన పాల కృష్ణమూర్తి,డేగ నరేష్లకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి ఆలోచనతో ప్రారంభించిన యువ బలగం టీంకు వస్తున్న స్పందన చూస్తుంటే సమాజంలో సేవ చేసేవారికి ఒక వేదికగా అనతి కాలంలోనే నిలవడం వీరి యొక్క నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి పేద వారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్, మర్రి ఓదెలు, కొట్టే స్వామి, నీర్ల రాయమల్లు పాల్గొన్నారు.

# బొగ్గు రవాణా కు అంతరాయం లేకుండా చూడాలి

## - డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



బొగ్గు రవాణాకు అంతరాయం లేకుండా చూడాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్ట్ లోని సిహెచ్.పి బొగ్గు రవాణాపై డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి.సూర్యనారాయణ ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి బొగ్గు రవాణా ను సమీక్షించారు. ఓసీపీ-3 ప్రాజెక్ట్ లోని సిహెచ్పి నుండి రవాణా అవుతున్న బొగ్గు నిల్వలు, యంత్రాల పని తీరు, బంకర్ సామర్థ్యం తదితర విషయాలను అధికారులతో చర్చించి, స్వయంగా జైల్ బంకర్లోనికి వెళ్ళి యంత్రాల పని తీరును పరిశీలించారు. రవాణాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. సి హెచ్ పి నుండి రైల్వే రేకుల రవాణాను పెంచేందుకు, రవాణాకు అనుగుణంగా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. వార్షిక లక్షల సాధనకు 15 రోజుల సమయం మాత్రమే ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ అన్నారు. వారి వెంట ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, ఐఇ డీజీఎం మురళీకృష్ణ, సిహెచ్ పి ఇంచార్జ్ సదానందం, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు ఉన్నారు.

# ఎలిగేడులో జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక పర్యటన

**సూర్య ఎలిగేడు**



పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్, ధూళికట్ట, ముప్పిరితోట గ్రామ పంచాయతీల్లో ఆకస్మికంగా పర్యటించి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. పారిశుద్ధ్య పనులు, ఇంటింటికి చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డ్ కు తరలించి కంపోస్టు ఎరువు తయారు విధానం, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తగు ఏర్పాట్లు చేసుకోవాలి అని, రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు ఉండకుండా చూసుకోవాలి అని, ఇంటి పన్నులు వంద శాతం చేసి ఆన్లైన్ చేయాలని అని, ఎల్ ఆర్ ఎస్కు సంబంధించిన పేమెంట్లు కంప్లీట్ పూర్తి చేయాలని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శుల కు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ఆరీఫ్, ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలకు సహాయ ఉపకరణాల పంపిణీ

**సూర్య- సుల్తానాబాద్**



మండలంలోని గర్రెపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలింకో సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శనివారం సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద మాట్లాడుతూ 122మంది అర్హత కలిగి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని అన్నారు. సహాయ ఉపకరణలలో వీల్ చైర్లు, ట్రై సైకిల్లు, చెవిటి మిషన్లు రోలాటర్, టి.ఎల్.ఎమ్ కిట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్లు కవిత, ఎండి అజీమ్, మండల విద్యాధికారి రాజయ్య, ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, వివిధ మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, కాన్షిరాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ మంద రాజు, బిఎస్పి నాయకులు కండె తిరుపతి, సందెల వెంకన్న, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం, తునికి సమ్మయ్య, సొల్లు బాబు, పంజాల రామ్ శంకర్ గౌడ్, సతీష్ గౌడ్, అచ్యుత్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణ సరికాదు

## - ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణ సరికాదని ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ అన్నారు. ఆర్జీ-2 డివిజన్లో యూనియన్ ఉపాధ్యక్షుడు బి.అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడు ఐ.కృష్ణ మాట్లాడుతూ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.సింగరేణిలో అమలులో ఉన్న పాత సంప్రదాయాన్ని కొనసాగించాలని,సింగరేణిలో అనేక దశాబ్దాల నుంచి మెడికల్ డిపార్ట్మెంట్ను సింగరేణి కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక డిస్పెన్సరీ ఏరియా హాస్పిటల్ ఆవిర్భం జరిగి దశాబ్దాలు గడుస్తుందన్నారు.మెడికల్ డిపార్ట్మెంట్పై సమన్వయం ప్రైవేట్ వాళ్లకి ఇస్తారా, సెక్యూరిటీ సిబ్బంది అనేక చోట్ల అవుట్సోర్సింగ్ తీసుకొచ్చారుని, ఇప్పుడు సెక్యూరిటీ ఆఫీసర్ నియామకాన్ని కూడా కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విధానాలు సంస్థకు నష్టాలు కలిగించేవని, కావున నియామకాలను వెంటనే నిలిపివేయాలని సూచించారు. సింగరేణిలోని వైద్యులు మెడికల్ సిబ్బంది, ఎస్ అండ్ పిసిలోని సిబ్బంది నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్.మల్లయ్య, డి.పోశం, టి. రవి, ఎం.లింగన్న, పి.రాములు, జి.వినోద్, సదానందం, నంబులాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా దీకొండ భూమేష్

**సూర్య- సుల్తానాబాద్**



మండలంలోని ఐతారాజుపల్లి గ్రామ శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా దీకొండ భూమేష్, ఉపాధ్యక్షులుగా ఎర్రం సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుజ్జెటి వెంకన్న,కోశాధికారిగా దాసరి రాజిరెడ్డి, ప్రచార కర్తగా మడ్డి సాయికిషోర్,సంయుక్త కార్యదర్శిగా కొమురవెల్లి రమణా చారితో పాటు పలువురు ముఖ్య సలహాదారులను, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు భూమేష్ను ఘనంగా సన్మానించారు.

# వైభవంగా వసంతోత్సవ వేడుకలు

**సూర్య మంథని**



హోలీ పండుగ సందర్భంగా స్థానిక శ్రీ శీలేశ్వర-సిద్దేశ్వర దేవాలయంలో స్వామి-అమ్మ వార్లకు శుక్రవారం రాత్రి ఘనంగా వసంతోత్సవము నిర్వహించారు. వేదపండితులు మారుపాక ప్రశాంత్ శర్మ, నల్గొండ గోపాల్ల ఆధ్వర్యంలో లోకే సుధాకర్ రావు-సతీదేవి దంపతులు వేదోక్తంగా పూజ, వసంత ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు లోకే సుధాకర్ రావు, లోకే మనోహర్ రావు, శ్రీధర్ రావు, భక్తులు రావికంటి మనోహర్, అవధానుల శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, మేకల వ్యాపారి ఒర్రె స్వరూప-సదయ్య యాదవ్ల కుమారుడు సందీప్-లక్ష్మీ శ్రావణి ఇటీవల వివాహం జరగగా నూతన వధూవరులను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆశీర్వదించారు. నూతన వస్త్రాలను అందజేసి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట కలవచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**- మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీత వేస్తుందని మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఇంచార్జి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో శనివారం మహిళా కాంగ్రెస్ జిల్లా బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వం సాగుతున్న తీరుని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు



చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దెల ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందన్నారు. గత సెప్టెంబర్ 15 న మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, నేటి వరకు సభ్యత్వం నమోదు కొనసాగుతుందన్నారు. అలాగే స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆసక్తి ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజల ఆశీర్వాదంతో గెలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందమ్మా , రాష్ట్ర కార్యదర్శి సుమలత, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ వివిధ హోదాల బాధ్యులు అల్లాల సరిత , పిప్పరి అనిత , అనుమల్ల మంజుల, మచ్చ లావణ్య, మచ్చకవిత, కరుణశ్రీ , పద్మ, హరిత, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల తయారీపై అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈ రాబోవు ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ పాఠశా లల్లో అందించే ఏకరూప దుస్తుల తయారీ విధానం పై శనివారం జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో దుస్తులు కుట్టే మహిళ సంఘాల సభ్యులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో జిల్లా సెర్ప్ డిపి యం విజయభారతి హాజరయ్యారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యం లో రాష్ట్ర స్థాయిలో,జిల్లా స్థాయిలో ప్రధాన సభ్యురాళ్లకు అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే మండల స్తాయిలో ఆయా గ్రామాల్లో దుస్తులు కుట్టే వారికి ప్రత్యేక అవగాహన కల్పించి, సకాలంలో దుస్తులు అందేలా ప్రణాళికలు చేయడం జరుగుతుంది. గత సీజన్ రూరల్,అర్బన్ మండలంలో సకాలంలో దుస్తులు అందజేసినట్టే ఈ సారి కూడా అంద జేసేలా ఆయా గ్రామాల గ్రామ సమాఖ్యలు చొరవ తీసుకోవాలని, ఎవరి కైనా ఆధునిక జుకి కుట్టు మిషన్లు, ఖజాలు,గుండీలు కుట్టే మిషన్లు కావా లంటే వారికి రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందని అవగాహన కల్పిం చడం జరిగింది.అలాగే సభ్యులు తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించేలా చూడాలని, బ్యాంకు రుణాలు,స్త్రీ నిధి రుణాలు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని,వాయిదాల చెల్లపులు జరిగేలా చూడాలని తెలియజేయడం జరిగింది..ఎపియం వి.గంగాధర్, సి.సి.లు రవీందర్, గ్రామ సమాఖ్య అధ్యక్షురల్లు పడాల.జ్యోతి, ఎస్.రాజవ్వ,వి.ఓ.లు రమ, సత్య,ట్రెనర్ కె.విజయ,పలువురు సభ్యులు హాజరయ్యారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**- యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి**

**సూర్య గన్నేరువరం**



క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని గునుకుల కొండాపూర్ లో శనివారం అల్లూరి శ్రీనాథ్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి వారిలో ఉన్న ప్రతిభ తో విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ న్యాలపట్ల కనుకయ్య, కాసింపేట మాజీ ఉప సర్పంచ్ బద్దం సంపత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గన్నేరువరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరిపూర్ణాచారి,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు లింగంపల్లి హరి,యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి తాడురి వంశిక్రిష్ణ రెడ్డి, నాయకులు సంగు వేణు, తాళ్లపల్లి రవి, న్యాలపట్ల రాజు, మరియు గునుకుల కొండాపూర్ టీం కెప్టెన్ రాకేష్, కాశింపేట్ కెప్టెన్ సందీప్ ఇరు జట్ల ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పల్లి మండలంలో జోరుగా అక్రమ నిర్మాణాలు

**సూర్య కొత్తపల్లి.**

కొత్తపల్లి మండలం లో జోరుగా అక్రమ నిర్మాణాలు పలువురు చేస్తున్నారు.అక్రమ నిర్మాణాల కు రెవిన్యూ ,మండల అధికారులు అడ్డు కట్ట వేయాలని పలువురు మండల వాసులు కోరుతున్నారు.

## ఫ్రెండ్స్ కల్చర్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు

**సూర్య మెట్‌పల్లి:-**



ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హెూలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు. ముస్లిం సోదరులతో కలిసి హెూలీ ఆడారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి బూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా, సాదుల్ల (గుల్లు), సినీ నటుడు గోదుర్ మురళీ, గోదుర్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపెల్లి వెంకట స్వామి, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అల్లకట్టు సత్యనారయణ,చిట్యాల అరుణ్, కోట రాజేందర్, సోగాల అంజి,ఎనుగందుల ఉదయ్, లక్ష్మి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## వెదురుగట్ట స్కూల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ప్రారంభం

**సూర్య చొప్పదండి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో కృత్రిమ మేధను వినియోగించటానికి చేపట్టిన ఏ ఎక్స్ ఎల్ - ఆల్ కార్యక్రమాన్ని చొప్ప దండి మండలంలోని వేదురు గట్ట పాఠశాలలో ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిడిఓ వేణుగోపాలరావు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలకు అనేక సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు.మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం కోసం ఈ సంవత్సరము ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఒకే ప్రాంగణంలో ఉన్న పాఠశాలలో ప్రాథమిక విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఈ కార్యక్రమాన్నిప్రారంభించడం జరిగిందని తెలిపారు.ప్రాథమిక హెచ్ ఎం అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కలిపిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఘనంగా కాన్షిరాం జయంతి వేడుకలు

**సూర్య చొప్పదండి**



బీఎస్పీ వ్యవస్థాపకులు దివంగత కాన్షిరాం 91వ జయంతి వేడుకలు చొప్పదండిలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్,మండల అధ్యక్షులు కడారి గంగరాజు అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాన్షిరాం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథి గా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మాట్లడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన వారసుడు అంబేద్కర్ ఆలోచన విధానమే బహుజనల విముక్తి మార్గమని నమ్మారని తెలిపారు. భారతదేశంలో విప్లవత్మక రాజకీయాలకు పునాదులు వేశాడని కొనియాడారు. కార్యక్రమంలో గంగరాజు, అరవింద్,రాజలింగం, స్వామి, వెంకట తదితరులు పాల్గొన్నారు.

## డి 4 కాల్వ ద్వారా నీటి విడుదల

**సూర్య బోయినపల్లి..**



చేతికొచ్చే పంటలు... పశువుల పాలు...

- ఉష్ణోగ్రత పెరిగి అడుగంటిన భూగర్భ జలాలు

సూర్య బోయినపల్లి

తలపున గోదారి మన బతుకు ఎడారి అన్న పాట అచ్చం రైతులకు వర్తిస్తు... తలపున నారాయణపూర్ చెరువు శ్రీ రాజరాజేశ్వర జలాశయంలు ఉన్న బోయినపల్లి మండలం తడగొండలో కొన్ని పొలాలు నీరు లేక ఎడారిని తలపిస్తున్నాయి. నారాయణపూర్ చెరువు నుండి ఇతర మండలాలకు సై... నీరు వెళ్తున్నాయి. నారాయణ పూర్ చెరువు నుండి బోయినపల్లికి వచ్చే కాలువ ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో నారాయణపూర్ నుండి తడగొండ చెరువు నుండి బోయినపల్లి చెరువులోకి D4 కాలువ ద్వారా నీరు వచ్చినప్పుడు పొలాలు పచ్చగా ఉండేవని ప్రస్తుతం నీళ్ళు రాకపోవడంతో తడగొండలో పొట్టకు వచ్చిన పొలాలు ఎండిపోవడంతో గొర్లకు పశువులకు మేతగా మారుతున్నాయి. ఇప్పటికైనా నీళ్ళ వదిలితే కొద్ది పంట అయిన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎండిపోయిన పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

మండలం ఈనెల 08 తేదీన సూర్య లో ప్రచరితమైన తలుపుల గోదారి-మన బతుకు ఎడారి కథనానికి స్పందించిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం.మల్కాపూర్,తడగొండ, అనంతపల్లి, కోరేం గ్రామాల రైతులు పంట చివరి దశకు నీళ్ళుకవాలని కోరగా వెంటనే స్పందించి, డి 4 కాల్వ ద్వారా కొండాపూర్ మైసమ్మ చెరువుద్వారా ద్వారా నీటిని విడుదల చెపించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన మాట ప్రకారం చొప్పదండి నియోజకవర్గంలో "ఒక గుంట కూడా ఎండి పోనియ్యా"అని మాట ఇచ్చి నెరవేర్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య ఎఫెక్ట్

## విద్యార్థులు ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి

**- ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య చొప్పదండి**



శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు మొదలవుతున్న సందర్భంగా వారికి ఉచితంగా పరీక్ష ప్యాడ్లు,పెన్నులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా ప్రశాంతగా వ్రాయడంతో పాటు మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మవూరపు రాములు, మేడి శంభయ్య,కోలపురి శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మరాజు పల్లి లో అగ్ని ప్రమాదం

**సూర్య హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామంలో శనివారం జక్కుల గట్టమ్మ అనే మహిళ ఇంటి వద్ద అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో పలు వస్తువులు దగ్ధం అయ్యాయి. హుజురాబాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. కాగా గట్టమ్మ బంధువు వస్తువులను దగ్ధం చేశాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## హాకీ క్రీడల్లో సత్తా చాటి జిల్లా పేరు నిలపాలి

**- హాకీ అసోసియేషన్ కార్యదర్శి సురేందర్ సింగ్**

**సూర్య హుజురాబాద్**



ఈనెల 16 నుండి హుజురాబాద్ పట్టణంలో మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ హాకీ పోటీలలో క్రీడాకారులు సత్తా చాటి జిల్లా పేరు నిలపాలని హాకి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సర్దార్ సురేందర్ సింగ్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో టోర్నమెంట్ ప్రారంభం పై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, క్రీడాకారులకు భోజన, వసతి ఏర్పాట్లపై, మైదానాల సిద్ధంపై హాకీ క్లబ్ బాధ్యులతో చర్చించారు. అనంతరం జిల్లా తరపున ఆడే హాకీ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణి, శాశ్వత అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, హాకీ క్లబ్ హుజురాబాద్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, గుద్దేలుగుల సమ్మయ్య, గనిశెట్టి ఉమామహేశ్వర్, భూసారపు శంకర్, చింత శ్రీనివాస్, పిల్లల లక్ష్మీనారాయణ, పీఈటీలు సాదుల శ్యామ్, యేముల రవి కుమార్, కోచ్ శ్రీనివాస్, తిరుపతి, రమేష్, లక్ష్మణామూర్తి, సజ్జు, వినయ్, విక్రం, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

**సూర్య కొత్తపల్లి.......**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చి ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**- టెడ్ ఎడ్ టాక్స్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అద్భుతమైన ప్రతిభ**
**- కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**
**- ఆకట్టుకున్న అంతర్జాతీయ టెడ్-ఎడ్ టాక్స్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




విద్యార్థులు వచ్చిన అవకాశాలను చేజార్చుకోకుండా వాటిని సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. ప్రతిభకు పదును పెట్టాలని లక్ష్యసాధనకు నిరంతరం కష్టపడి ముందుకు సాగాలని సూచించారు. కరీంనగర్ స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం రాత్రి పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో టెడ్-ఎడ్ అంతర్జాతీయ టాక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులు, పారమిత నుంచి ఇద్దరు విద్యార్థులు టెడ్ ఎడ్ టాక్స్ లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. గత సంవత్సరం అక్టోబర్ 23న పారమిత పాఠశాలలు, కరీంనగర్ జిల్లా విద్యాశాఖల మధ్యన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థలకు అంతర్జాతీయ టెడ్-ఎడ్ టాక్స్ శిక్షణనివ్వడానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాద రావు మధ్య ఒప్పందం చేసుకున్నారు. దీని ప్రకారం పారమిత విద్యా సంస్థలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండున్నర నెలలు పారమిత వసతిగృహంలో శిక్షణను ఇచ్చి ఈ టెడ్-ఎడ్ అంతర్జాతీయ వేదికపై ప్రసంగిచేలా తర్ఫీదు ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఆరు గురు విద్యార్థులు టెడ్ ఎడ్ టాక్స్ కార్యక్రమంలో అంశాలపై అద్భుతంగా ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని నెరవేర్చేందుకు విద్యార్థులు నిరంతరం కష్టపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుతంగా పలు అంశాలపై ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పారమిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెడ్ ఎడ్ టాక్స్ కార్యక్రమంలో చక్కగా రాణిస్తు న్నారని తెలిపారు. ప్రతిభకు తాను మంత్రముగ్ధుడిని అయ్యానని, తాను సివిల్స్ లో పరీక్ష పాస్ అయినప్పుడు కూడా ఇంత హ్యాపీగా ఫీల్ కాలేదని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ప్రతిభ చూపి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అదనపు కలెక్టర్ అందజేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు సభ్యులను అమితం గా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఈఓ జనార్ధన్ రావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాదరావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ ఏనుగు ప్రభాకర్ రావు, పలువురు ఎంఈఓ లు హెచ్ఎంలు విద్యార్థుల తల్లిదండ్రులు, పారమిత పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ముదిరాజ్ కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామం లోని తూర్పువాడ పెద్దమ్మ ఆలయం లో శనివారం ముదిరాజ్ కుల పెద్దమనిషి, పెద్దమ్మ ఆలయ చైర్మన్ ఎన్నిక కుల బాంధవుల సమక్షంలో నిర్వహించారు. కుల పెద్ద మనిషిగా సోప్పరి సంతోష్ కుమార్, పెద్దమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా అనవేన సదయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కుల పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంతోష్, సదయ్య మాట్లాడుతూ.. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని, ముదిరాజ్ కుల బాంధవుల్లో ఓ ఒక్కరికి సమస్య వచ్చిన వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముదిరాజ్ కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చొప్పరి తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ పోలుదాసరి కొమురయ్య, కార్యదర్శి చొప్పరి శంకర్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, మాజీ ఆలయ చైర్మన్ చొప్పరి లింగయ్య, అనవేన భూమయ్య, దండేపెల్లి రాజయ్య, చొప్పరి భీంరాజ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి "సమన్వయం" అక్కర్లేదు

**సూర్య, పాలకుర్తి.**

మండలంలోని కన్నాల దర్గా గుట్ట మట్టి వ్యవహారంలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. గ్రామంలోని దర్గా గుట్టలో అధికారికంగా నిర్వహిస్తున్నా గ్రావెల్ రవాణా వ్యవహారంలో రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరు తలెత్తి వివాదం కావడంతో ఇరువర్గాలు రాజీయత్నానికి ప్రయత్నాలు ప్రారంభించారు. తాము ఎవరితో చర్చలు జరిపేది లేదని తమలో తాము సమన్వయం చేసుకుంటామని ఎవరి సమన్వయం తమకు అక్కరలేదని వారు స్పష్టం చేశారు. మంత్రి గారి ఆదేశాలు తమకు గీటు రాయని ముజావిర్లు ఇటు ఇతర మైనారిటీల మధ్య తలెత్తిన వివాదాన్ని తాము సమన్వయంతో పరిష్కరించుకుంటామని వారు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఎవరి పెత్తనం తమకక్కర్లేదని పైగా "ఆ" వ్యక్తితో రాజీ పడే సమస్య ఉత్పాన్నం కాదని వారు అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. కాగా మంత్రివర్యులు కూడా తమలో వచ్చిన చిన్నపాటి అభిప్రాయ భేదాలను సమన్వయతో పరిష్కరించుకోవాలని సూచించారు తప్ప ఎవరిని సమన్వయం చేయమని ఆదేశించలేదని వారు స్పష్టం చేశారు.

## పూలే సాహు అంబేడ్కర్ల సిద్ధాంతాలతో మాత్రమే బహుజనులకు రాజ్యాధికారం

**- తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సెంట్రల్ కో ఆర్డినేటర్ ,మాజి డిజిపి డాక్టర్ పూర్ణచందర్ రావు**

**సూర్య కరీంనగర్ టౌన్**




భారతదేశ మొట్టమొదటి సామాజిక పరివర్తన ఉద్యమ పితామహులు మహాత్మ జ్యోతిరావు పూలే, రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి శివాజీ మహారాజ్,రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల ద్వారా మాత్రమే ప్రజలకు రాజ్యాధికారం సాధ్యమని బీఎస్పీ రెండూ రాష్టాల కో ఆర్డినేటర్ డాక్టర్ పూర్ణ చందర్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 91వ జయంతి సభకు ముఖ్య అతిథిగా హాజరైన అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అయనతోపాటు మరొక సెంట్రల్ కో ఆర్డినేటర్ నిషాని రామచంద్రం మహనీయులకు పూలమాల వేశారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సమాజంలో కూడు గూడు వీడ అయినటు వంటి బహుజన వర్గాలను రాజకీయ అధికారం వైపు నడిపించడం ఒక సామాన్యుడు మాన్యుడు మహనీయుడు కాన్షిరాం అని అన్నారు. విపత్కర పరిస్థితుల నుండి బహుజన కులాలను దేశాన్ని కాపాడుకోవడానికి పూలే సాహు అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు పోతున్న బహుజన ఉద్యమం మాత్రమే శరణ్యం అన్నారు.ఈ దేశ బహుజన సమాజమును కాపాడడానికి కుమారి మాయావతి నాయకత్వంలో మాన్యవర్ కాన్షిరాం మార్గంలో పనిచేసి రాజ్యాధికారం సాధించినప్పుడు మాత్రమే కాన్షిరాంకి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనగందుల వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, రాష్ట్ర కోశాధికారి నాయిని ప్రణయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్, జిల్లా ఇంచార్జ్ లు మంద బాలయ్య, కళ్ళేపెల్లి రాజేందర్, అక్కి బాలకిషన్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మంకాళి తిరుపతి, మాతంగి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భర్తపై కత్తితో దాడి చేసి పెట్రోల్ పోసి నిప్పంటించిన భార్య

**- చికిత్స పొందుతూ భర్త మృతి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం పొలాస లో భర్తపై భార్య కత్తితో దాడి చేసి పెట్రోల్ పోసి నిప్పు పెట్టింది. పొలాస గ్రామంలో నివాసం ఉంటున్న పడాల కమలాకర్ గత కొన్ని నెలలుగా మద్యానికి బానిసయ్యడు. అతనికి ఇద్దరు భార్యలు ఉండగా, మరో భార్యను పెళ్లి చేసుకోవాలని చూస్తున్నాడు. కాగా మొదటి భార్య జమునతో గత కొంతకాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. తరచు ఇంట్లో గొడవలతో భార్యా పిల్లలను కమలాకర్ కొడుతున్నాడు. ఓపిక నశించిన జమున శనివారం కమలాకర్‌ను పట్టుకొని కత్తితో దాడి చేసి తలపై పెట్రోల్ పోసి తగలబెట్టింది. తీవ్ర గాయాలైన కమలాకర్‌ను జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కమలాకర్ మృతి చెందాడు. జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టారు.

## అక్రమ కార్యక్రమాలపై ఉక్కు పాదం

**- ఏ సి పి కార్యాలయం ఆకస్మిక తనిఖీ - సిపి గౌస్ అలం**

**సూర్య, హుజురాబాద్**



సంఘ వ్యతిరేక శక్తులపై, అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ఉక్కు పాదం మోపాలని గౌస్‌అలం అన్నారు. శనివారం జిల్లా సిపి గౌస్ అలం హుజురాబాద్ ఏసిపి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి, హుజురాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ జి తిరుమల్ గౌడ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే దీక్షలు

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ చేస్తున్న రిలే దీక్షలు శనివారం హుజురాబాద్ లో కొనసాగాయి. ఈ రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో - ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాట్ల రమేష్, అంబాల కుమారస్వామి, కలవల మల్లయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, మోలుగూరి ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ దీక్షలకు సంఘీభావం సామల రాజిరెడ్డి, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, బత్తుల రాజలింగం, అరికిళ్ళ ఐలయ్య, వేల్పుల ప్రభాకర్, రేణిగుంట్ల బిక్షపతి, రుద్రారపు రవితేజలు తెలిపారు.

## ప్రభుత్వం పాఠశాలలో చోరీ

**సూర్య, మానకొండూరు**

విద్యాలయాలను సైతం వదలని దొంగలు కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 23 ట్యాబులు శుక్రవారం రాత్రి చోరీకి గురయ్యాయి. కాగా ఏసీపి శుభం ప్రకాష్, సి.ఐ లక్ష్మీనారాయణ సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. స్థానిక సీఐ లక్ష్మీనారాయణ వివరాల మేరకు పాఠశాలకు వెనుక వైపునున్న వెంటిలేటెర్లు పగుల కొట్టి, దాని ద్వారా లోపలికి వెళ్లి తాళాలు వినియోగించి టాబ్లులను దొంగిలించారు.

## గ్రామాల అభివృద్ధి యే కేంద్ర ప్రభుత్వం ధ్యేయం

**- గర్శకుర్తి వెంకటేశ్వరా దేవాలయంలో ప్రత్యేక పూజలు**
**- సిసి రోడ్లను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య గంగాధర**



గ్రామాల అభివృద్ధియే కేంద్ర ప్రభుత్వం ధ్యేయం అని, గ్రామాలే దేశానికి పట్టుకొ మ్మలని కేంద్ర హెూం సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ధ జిల్లా గంగాధర మండలంలో 1 కోటి 21 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వివిధ సీసీ రోడ్లను పరిశీలించారు. ఉప్పర మాల్యాలోని రోడ్డును ప్రారంభించారు.గర్శకుర్తి గ్రామంలోని వెంకటేశ్వరా దేవాలయంలో పూజలు చేశారు.